సాక్షి అన్నమయ్య జిల్లా

సోమవారం ◆ 6 ◆ మే ◆ 2024



వైఎస్సార్‌సీపీలోకి వలసల వెల్లువ

ఎన్నికలు దగ్గరయ్యే కొద్దీ వైఎస్సార్‌సీపీలోకి వలసలు జోరందుకున్నాయి. సీఎం జగన్ పాలన నచ్చి స్వచ్ఛందంగా చేరుతున్నారు. - 8లో



బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

ప్రముఖ పుణ్య క్షేత్రమైన పుష్పగిరిలో శ్రీ కామాక్షీ వైద్యనాథేశ్వర స్వామి, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు ఆదివారం రాత్రి అంకురార్పణ చేశారు. -8లో

మదనపల్లె : టమాటా ధరలు (10 కిలోలు)

	కనిష్టం	గరిష్టం
మొదటిరకం	రూ.134	రూ.180
రెండోరకం	రూ.90	రూ.130



మార్కెట్‌కు వచ్చిన మొత్తం సరుకు : 343 మెట్రిక్ టన్నులు

పట్టుగూళ్ల ధరలు (రూ.లో)

రకం	కనిష్టం	గరిష్టం
బైవోల్టిన్	355	420
సీబీ	-	-



మార్కెట్‌కు వచ్చిన పట్టుగూళ్లు: 54.800 కిలోలు


చెప్పాడంటే.. చేస్తాడంతే!

- సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పట్ల సంపూర్ణ విశ్వాసం
- అవసరానికి తగ్గట్టు హామీలు ఇవ్వడం పరిపాటి
- చంద్రబాబు ఎప్పుడూ మాట మీద నిలబడింది లేదు
- సాక్షి రోడ్‌షోలో వైఎస్‌ఆర్ జిల్లా ఓటర్ల మనోగతం

వైఎస్ అంటే ఓ బ్రాండ్. చెబితే చేస్తారని పూర్వం నుంచి జిల్లాలో ఆ కుటుంబానికి పేరుంది. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆ పేరును రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించారు. మాట ఇస్తే మాట కోసం ఎందాకైనా నిలబడతారని అనేక పర్యాయాలు నిరూపించారు. ఎన్నికల మేనిఫెస్టోను 99 శాతం అమలు చేసి మాటపై నిలబడ్డారు. చెప్పినవే కాకుండా చెప్పని వాటిని కూడా అమలు చేశారని ఉమ్మడి వైఎస్సార్ జిల్లా ఓటర్లు విశ్వసిస్తున్నారు. పేదల తలరాతలను మార్చేందుకు నాడు–నేడు ఎంతో ఉపయోగపడుతోందని చెబుతున్నారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తూ పాలకుడంటే ఇలానే ఉండాలని ఓటర్లు ఆనందం వెలిబుచ్చారు.

సాక్షి ప్రతినిధి, కడప/కడప సెవెన్‌రోడ్స్: సీఎం వైఎస్ జగన్ చెబితే, చేస్తాడు, చేసేదే చెబుతాడు. డొంకతిరుగుడు వ్యవహారం ఉండదు. సాక్షి రోడ్‌షోలో ఎవరిని కలిసినా ఇదే సమాధానం వస్తోంది. వైఎస్సార్ జిల్లా కేంద్రమైన కడప నుంచి ప్రారంభమైన రోడ్‌షో ఆలంఖాన్‌పల్లె, కమలాపురం నియోజకవర్గంలోని చెన్నూరు, మైదుకూరు నియోజకవర్గంలోని చెన్నముక్కపల్లె, పాటిమీదపల్లె, దుంపలగట్టు మేజర్ పంచాయతీ ఖాజీపేట, గడ్డివీరయ్యసత్రం మీదుగా బద్వేల్ వరకూ సాగింది. రోడ్‌షోలో కర్షకులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు, చేతివృత్తులదారులను సాక్షి బృందం పలకరించింది. సాక్షి పేరు చెప్పకుండా సర్వే అని చెప్పి మాట్లాడించే ప్రయత్నం చేశాం.

- 6గంటలకు కడప కోర్టు వద్ద నుంచి రోడ్‌షో ప్రారంభమైంది. 6.05 నిమిషాలకు ఐటీఐ సర్కిల్ చేరుకోగా, అప్పటికే బాషా టీ సెంటర్లో ఉన్న మస్తాన్, సుబ్బరామిరెడ్డి పేపర్ చదువుతూ మాట్లాడుకుంటున్నారు. ఎక్కడికెళ్లినా జనం పట్టలేదబ్బా...మళ్లీ జగనే సీఎం అని సుబ్బరామిరెడ్డి అంటుండగా, అవును, రెడ్డి మాలాంటి సన్నాసపకోళ్లకు జగన్‌రెడ్డే సీఎం కావాలబ్బా. ఎంతోమంది పేదోళ్లకు సాయం చేసినాడు, ఇంటి కొచ్చి అడిగి పథకాలు ఇచ్చాండారు, ఎప్పుడన్నా ఇట్లా లెక్కలిచ్చినోళ్లు, పథకాలిచ్చినోళ్లు ఉన్నారా! మళ్లా ఆయనే రావాల రెడ్డి అంటూ మస్తాన్ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తరపున వకాల్తా పుచ్చుకున్న లాయర్ లాగా చెబుతున్నాడు. అక్కడి నుంచి ఆలంఖాన్‌పల్లె చేరుకోగా సైఫుల్లా టీసెంటర్‌లో అరవై ఏళ్ల పైబడ్డ వీరన్న పేపర్ చేతబట్టి వార్తల్లో మునిగిపోయాడు. పలకరిస్తే పేదోళ్లకు జగన్ సాయం చేసినట్లు ఇంకెవ్వరూ సాయం చేయలేదు. మళ్లీ జగనే సీఎం కావాలని ఆకాంక్షించారు.





చెన్నూరులో...

వృద్ధురాలు అంకమ్మ వడివడిగా నడుస్తూ వెళ్తోంది... ఎక్కడికి వెళ్తున్నావు పెద్దమ్మా అంటే ఏమి చేద్దూ నాయన.. పింఛన్ ఇచ్చేటోళ్లు వచ్చి ఆఫీసుకాడికి రమ్మన్నారు. వెళ్తున్నానని చెప్పింది. బ్యాంకు అకౌంటుకు వేస్తామని చెప్పారు కదా అంటే అకౌంట్ ఉంటే కదు నాయనా, నెలనెలా ఇంటికొచ్చి ఇచ్చేటోళ్లు...ఎలెక్షన్లని ఇంటికాడికి రాకుండా చేసినారు. ఇంతకు మునుపు ఎప్పుడన్నా ఈ పరిస్థితి ఉండేదా? అంటే పాపం ఆ బిడ్డ మాలాంటోళ్ల కోసం ఇంటికాడికే పింఛన్ పంపించేటోడు, మాయదారోడు రాకుండా చేసినాడు నాయన అంటూ చెప్పుకుంటూ వెళ్లింది.

పసుపు-కుంకుమ తప్ప ఏమీ ఇచ్చింది లేదు: మహిళలు

ఉదయం 7 గంటల సమయంలో హైవే పక్కనే దుంపలగట్టు వద్ద కనకాంబరాలు పూలు కోస్తున్న మహిళలను సాక్షి బృందం పలకరించింది. ప్రభుత్వ పాలన ఎలా ఉందమ్మా అంటే బ్రహ్మాండమని టక్కున ముక్త కంఠంతో జవాబు చెప్పారు. డ్వాక్రా రుణమాఫీ ఆసరా డబ్బు మూడు సార్లు వచ్చింది. అమ్మఒడి వచ్చింది. మా అత్త సుబ్బమ్మకు పింఛన్ వచ్చింది...ఇలా చెకచెక నందిరెడ్డి స్వరూప చెప్పుకొచ్చింది. ఆడోళ్లకు ప్రభుత్వ పథకాలు జగన్ ప్రభుత్వంలోనే వచ్చాయని, చంద్రబాబు హయాంలో పసుపు-కుంకుమ పథకం తప్పా ఇంకేమీ రాలేదని నాగులు, శివమ్మ అనే మహిళలు గొంతు కలిపారు. అది కూడా ఎన్నికల ముందు ఇచ్చారన్నారు. మళ్లీ జగనే రావాలని చెప్పారు.



సెంచురీ ప్లైబోర్డ్స్ సంస్థ రావడంతో...

బద్వేల్ సమీపంలో సెంచురీ ప్లైబోర్డ్స్ సంస్థను 2021 డిసెంబర్ 23న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. రూ.45కోట్లతో వాటర్ సరఫరా, 132 కేవీ విద్యుత్ లైన్ ఏర్పాటు 6 నెలల్లో సమకూర్చారు. రూ.1600 కోట్లు పెట్టుబడితో ఏర్పాటు చేసిన ఈ సంస్థ ఉత్పత్తులను ప్రారంభించింది. స్థానికంగా 2076 మందికి ఉద్యోగాలు దక్కాయి. యువతకు పెద్ద ఎత్తున సొంత ప్రాంతంలోనే ఉపాధి అవకాశాలు లభించడంతో బద్వేల్ ప్రాంతంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనను కొనియాడుతున్నారు. గోపవరం కాలనీకి చెందిన చిన్నబాబు డిగ్రీ పూర్తి చేసి స్థానికంగా అపోలో ఫార్మసీలో పనిచేస్తుండేవారు. సెంచురీప్లైబోర్డ్స్ సంస్థలో స్టోర్ అసిస్టెంట్ ఉద్యోగం లభించడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

అడక్కుండానే అన్నీ ఇచ్చాడన్నా



మా స్వగ్రామం నరసాపురం(కాశినాయన మండలం). 20 ఏళ్ల క్రితం చెన్నూరు కొచ్చాం. చేపల వ్యాపారమే జీవనోపాధి. బాడుగ ఇంట్లో ఉన్నాం. జగనన్న ప్రభుత్వంలో సొంత ఇల్లు వచ్చింది. అమ్మఒడి పథకం, విద్యా దీవెన పథకాలొచ్చాయి. డ్వాక్రా గ్రూపునకు వర్తించేవి అన్నీ వస్తున్నాయి. ఈయన హయాంలోనే పేదోళ్లకు మేలు జరిగింది.
–జమాలయ్య, చేపల వ్యాపారం, చెన్నూరు

ఇంటివద్దకే ప్రభుత్వ పథకాలు



పాటిమీదపల్లె గురవయ్యను సాక్షి బృందం పలకరిస్తే జగనన్న అమ్మఒడి వచ్చింది. డ్వాక్రాలో మా భార్య ఉంది. సున్నా వడ్డీ, వైఎస్సార్ ఆసరా పథకాలు డబ్బులొచ్చాయని చెప్పారు. తల్లి సరోజమ్మకు పింఛన్ వస్తుందని ఇంటివద్దకే పథకాలన్నీ వచ్చాయని తెలిపారు. ఎవ్వరి రెకమెండేషన్ అవసరం లేకుండానే పథకాలొచ్చాయన్నారు. మరోమారు సీఎంగా వైఎస్ జగన్ కొనసాగాలని తెలిపారు. –గురువయ్య, పాటిమీదపల్లె

టీడీపీ అయినా సరే పథకాలు వచ్చాయి




నేను తెలుగుదేశం మద్దతుదారుడిని. అయినా ప్రభుత్వ పథకాలు వచ్చాయి. జగనన్న చేదోడు పథకం ద్వారా రూ.40వేలు వచ్చింది. మా భార్యకు అమ్మఒడి పథకం మూడేళ్లుగా రూ.41వేలు వచ్చింది. మేము ఎవ్వర్ని అడగలేదు. వలంటీర్ల ద్వారానే మాకు ప్రభుత్వ పథకాలు వచ్చాయి. జగన్ ప్రభుత్వంలో సచివాలయం ద్వారా సామాన్యులకు మేలు జరుగుతోందని వివరించారు.
–నాగరాజు, నాయిబ్రాహ్మణుడు, ఖాజీపేట

చంద్రబాబు మీద నమ్మకం లేదు



వ్యక్తిగతంగా నాకు పింఛన్ వస్తాంది. మా భార్యకు డ్వాక్రా ఆసరా వచ్చింది. చేయూత వచ్చింది. సొంత ఇల్లు వచ్చింది. ఎలాంటి అవినీతి లేకుండా అన్నీ ఇచ్చినారు. చంద్రబాబు మీద ఎలాంటి నమ్మకం లేదు. జగన్‌పై మాకు పూర్తి నమ్మకం ఉంది.
–సయ్యద్, డ్రైవర్, ఖాజీపేట.

జగన్ వల్లే మాకు డబ్బులొచ్చాయి



నాకు జగనన్న చేదోడు పథకం ద్వారా రూ.40వేలు వచ్చింది. మా కొడుక్కు వాహన మిత్ర పథకం వల్ల రూ.40వేలు వచ్చింది. మా భార్యకు వైఎస్సార్ చేయూత పథకం రూ.18,500 మూడేళ్ల వచ్చింది. డ్వాక్రాలో ఆసరా డబ్బులొచ్చాయి. కష్టం చేసుకొని బతికేటోళ్లం. ఇవన్నీ జగనన్న వల్లే మాకు సాధ్యమైంది. ఆయన మేలు మర్చిపోలేమని అన్నయ్య చెప్పుకొచ్చారు.
–అన్నయ్య, రజకుడు, జీవీసత్రం

స్వగ్రామంలో ఉద్యోగం దక్కడం ఆనందదాయకం



అగ్రికల్చర్ బీఎస్సీ చేసిన నేను బెంగళూరులో ఓ ప్రైవేటు సంస్థలో పనిచేసేవాణ్ణి. స్థానికంగా సెంచురీప్లైబోర్డ్స్ సంస్థ రావడం, స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలనే ప్రభుత్వ నిబంధన ఉండడంతో దరఖాస్తు చేసుకున్నా. ఇందులో ప్లాంటేషన్ ఆఫీసర్‌గా ఉద్యోగం దక్కింది. రూ.27వేలు జీతం వస్తోంది. తల్లిదండ్రుల చెంతనే ఉంటూ ఈ జీతం రావడం చాలా సంతోషంగా ఉంది. స్థానికంగా ఇక్కడి రైతులకు కూడా పరిశ్రమ ద్వారా ఉపయోగపడనున్నాను. సీఎం జగనన్న వల్లే నాకు ఈ అవకాశం దక్కింది. –విశ్వనాథరెడ్డి, బద్వేల్.

సీఎం చొరవ వల్లే బద్వేల్‌లో పరిశ్రమ



ఆత్మకూరు పరిసర ప్రాంతాల్లో నెలకొల్పాలనే దిశగా యాజమాన్యం అడుగులు వేసింది. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెండు నియోజకవర్గాలకు సమీపంలో బద్వేల్ నియోజకవర్గంలో నెలకొల్పాలని ఆదేశించారు. దాంతోనే ఇక్కడ పరిశ్రమ వచ్చింది. స్వగ్రామంలో ఉద్యోగం దక్కడం ఆనందంగా ఉంది. –నిరంజన్, బద్వేల్.

సామాన్యులకు జగనే అండాదండా



నేను ఎప్పుడు టీడీపీకే ఓట్లు వేసినోన్ని. మాకెప్పుడు ప్రత్యేకంగా పథకాలుండేవి కాదు. ఈ ప్రభుత్వంలో ఎవ్వరి ప్రమేయం లేకుండా రైతు భరోసా వచ్చింది. పింఛన్ అందుతా ఉంది. ఈసారి నా ఓటు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే.
–పెంచలయ్య, కొండూరు దళితవాడ, అట్లూరు

న్యూస్‌రీల్

ప్రధాని పర్యటన విజయవంతం చేయాలి

కలికిరి: అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రధాన మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని ఎస్పీజీ అధికారి క్రిష్ణపాల్ యాదవ్ అన్నారు. కలికిరి జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియంలో ఆదివారం ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్, ఎస్పీ క్రిష్ణారావు ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి, ఆయా శాఖల విధులపై దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్, మదనపల్లి సబ్ కలెక్టర్ హరిప్రసాద్, అడిషనల్ ఎస్పీ రాజ్‌కమల్, నియోజకవర్గ పరిధిలోని తహసీల్దార్లు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో మళ్లీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే



మైదుకూరులో ఇంటింటి ప్రచారంలో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

మైదుకూరు: రాష్ట్రంలో మళ్లీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే వస్తుందని ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 18వ వార్డులో ఆదివారం ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరిగారు. ఈ సందర్భంగా ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కుల మతాలకు, పార్టీలకు అతీతంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. అందువల్లే రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఈ ఎన్నికల్లో వైఎస్ జగన్ పట్ల ఆదరాభిమానాలు చూపుతున్నారని చెప్పారు. 2014 ఎన్నికల్లో, ఎన్నికల ముందు చంద్రబాబు అనేక హామీలను ఇచ్చి అధికారంలోకి రాగానే ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని విమర్శించారు. ఈ ఎన్నికల్లో చంద్రబాబు ఎన్ని హామీలు ఇచ్చినా సూపర్ సిక్స్ పథకాలను వినిపించినా ప్రజలు నమ్మడం లేదన్నారు. జగనన్న చెప్పిందే చేస్తారని చేసేదే చెబుతారని పేర్కొన్నారు. ప్రజలందరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీని గెలిపించి జగనన్న మళ్లీ ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని కల్పించాలని అభ్యర్థించారు.

- ప్రజలందరికీ మేలు చేశామని అందుకే ఈ ఎన్నికల్లో నిర్భయంగా ఓట్లు అడుగుతున్నామని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి అన్నారు. ఇంటింటి ప్రచారం సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలోనూ అమలు చేయని సంక్షేమ పథకాలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేశారని తెలిపారు.

టీడీపీ ప్రచారం.. స్వతంత్రుల సహకారం



టీడీపీ అభ్యర్థి బీటెక్ రవి ప్రచారంలో పాల్గొన్న స్వతంత్ర అభ్యర్థి దేవిరెడ్డి సంజీవరెడ్డి



వేంపల్లెలో టీడీపీ నేతల ప్రచారంలో పాల్గొన్న స్వతంత్ర అభ్యర్థి నిమ్మకాయల దర్బార్‌బాషా

పులివెందుల నియోజకవర్గంలో ఇదీ పరిస్థితి

సాక్షి ప్రతినిధి, కడప: తెలుగుదేశం పార్టీకి స్వతంత్ర అభ్యర్థుల సహకారం కొనసాగుతోంది. అభ్యర్థికి మించి స్వతంత్రులు టీడీపీ విజయం కోసం పనిచేస్తున్నారు. పోలింగ్ రోజున అత్యధిక మందిని పోలింగ్ ఏజెంట్లుగా కూర్చోబెట్టి భయభ్రాంతులకు గురిచేయడమే లక్ష్యంగా టీడీపీ మైండ్‌గేమ్ ఎంచుకున్నట్లు తెలుస్తోంది. ఆమేరకు స్వతంత్ర అభ్యర్థుల ప్రవర్తన, ప్రచారం కూడా ఉందని పరిశీలకులు వెల్లడిస్తున్నారు. పులివెందుల నియోజకవర్గ పరిధిలో ఈ పరిస్థితి మరింత అధికంగా ఉంది. నిన్న రెవల్యూషనరీ సోషలిస్టు పార్టీ అభ్యర్థి అక్కులుగారి విజయ్‌కుమార్‌రెడ్డి బీటెక్ రవి వాహనానికి ఎస్కార్టు తరహాలో వెళ్తూ ప్రచారంలో పాల్గొన్న విషయం తెలిసిందే. అదే కోవలో మరో ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు కూడా తెరపైకి వచ్చారు. తాజాగా లింగాల మండలం డొండ్లవాగు గ్రామంలో ఆదివారం టీడీపీ అభ్యర్థి బీటెక్ రవి ప్రచారం కొనసాగిస్తుండగా ఆ కార్యక్రమంలో స్వతంత్ర అభ్యర్థి దేవిరెడ్డి సంజీవరెడ్డి టీడీపీ కోసం ప్రచారం నిర్వహించారు. వేంపల్లెలో టీడీపీ చేపట్టిన ప్రచారంలో పచ్చ కండువా మెడలో వేసుకొని స్వతంత్ర అభ్యర్థి నిమ్మకాయల దర్బార్‌బాషా టీడీపీ ప్రచారాన్ని కొనసాగించారు.

ముందస్తు వ్యూహంతోనే...

పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గంలో అత్యధికంగా నామినేషన్లు దాఖలు చేయడం ముందస్తు వ్యూహమేనని తెలుస్తోంది. ఎస్కార్టు ఉన్న వారంతా క్రమం తప్పకుండా అన్ని పోలింగ్ బూత్‌లలో గుంపుగా వెళ్తూ ఓటర్లలో భయాందోళనలు కలిగించాలనే దురుద్దేశంతో ఉన్నట్లు సమాచారం.

ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్



రాయచోటిలో ఓటు వేసేందుకు క్యూలైన్‌లో నిల్చొన్న ప్రభుత్వ ఉద్యోగులు



పీలేరు పోలింగ్ కేంద్రంలో జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, పీలేరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఫర్మాన్ అహ్మద్ ఖాన్

- 14389 మందికి 10230 మంది ఓటుహక్కు వినియోగం
- జిల్లాలో 71.10 శాతం పోలింగ్
- పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్

నియోజకవర్గం	మొత్తం ఓటర్లు	ఓటు వేసినవారు	పోలింగ్ శాతం
రాజంపేట	547	1386	89.59
రైల్వేకోడూరు	1114	899	80.70
రాయచోటి	2250	1894	84.18
తంబళ్లపల్లె	1504	998	66.36
పీలేరు	2434	1702	69.93
మదనపల్లి	2352	1906	81.04

రాయచోటి: అన్నమయ్య జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు, జిల్లా ఫెసిలిటేషన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్, ఓటింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో కొనసాగిందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎం.అభిషిక్త్ కిషోర్ తెలిపారు. ఆదివారం రాయచోటి డైట్ కళాశాల, పీలేరు జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రంలో ఓటింగ్ సరళిని ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. పీలేరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిమిత్తం చేసిన ఏర్పాట్లు, పోలింగ్ ప్రక్రియ జరుగుతున్న తీరును కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారికి వివరించారు. సార్వత్రిక ఎన్నికల విధుల్లో పాల్గొనే పోలీస్ సిబ్బంది, అత్యవసర సేవలు అందించేవారు ఈనెల 6వ తేదీ సోమవారం నిర్వహిస్తున్న పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

- జిల్లాలో ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 14,388 మంది పోస్టల్ బ్యాలెట్‌కు నమోదు చేసుకున్నారు. అయితే వీరిలో 10,230 మంది ఓటును వినియోగించుకున్నారు. దీంతో జిల్లా వ్యాప్తంగా 71.10 శాతం పోలింగ్ నమోదైంది. జిల్లా ఫెసిలిటేషన్ సెంటర్‌లో 3188 మందికి గాను 1445 మంది మాత్రమే ఓటు వేయడంతో 45.33 శాతంగా నమోదైంది. కొన్ని సాంకేతిక సమస్యల కారణంగా రాయచోటిలో ఉదయం 7 గంటలకు ప్రారంభం కావాల్సిన ఓటింగ్ 9 గంటల నుంచి ప్రారంభమైంది. ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రారంభంలో కొంత మంది ఓట్లు కనిపించలేదని కలవర పడినా తర్వాత ప్రశాంతంగా పోలింగ్ నడిచింది.

మంగంపేట అభివృద్ధికి అన్ని విధాలా కృషి

ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు



భారీ ర్యాలీలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు



ఇంటింటి ప్రచారంలో ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, నాయకులు కొల్లం గంగిరెడ్డి, ముద్దా బాబుల్ రెడ్డి తదితరులు

ఓబులవారిపల్లె: మంగంపేట అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తామని ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం మంగంపేట పంచాయతీ పునరావాస కాలనీలో ఎంపీ, ఎమ్మెల్యేలు భారీ రోడ్‌షో నిర్వహించారు. ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి పులివెందుల తర్వాత మంగంపేట రెండో సొంత గ్రామం లాంటిదన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక మంగంపేటకు ప్రాధాన్యత ఇచ్చారన్నారు. దాదాపు 450 కోట్ల రూపాయలతో మంగంపేట కాపుపల్లె, హరిజనవాడ, అరుంధతివాడ కాలుష్య గ్రామాల తరలింపు, పునరావాసం కల్పించారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఏపీఎండీసీ మంగంపేట పాఠశాల విద్యార్థులకు ఉచితంగా మధ్యాహ్న భోజనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. వైఎస్ జగన్ మళ్లీ సీఎం కాగానే మంగంపేట అగ్రహారం తరలింపు, పునరావాసం కల్పించి పూర్తిస్థాయిలో సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో పల్వరైజింగ్ మిల్లులు వైఎస్సార్‌సీపీ నాయకులకు చెందినవనే నెపంతో కోలుకోలేని విధంగా దెబ్బతీశారన్నారు. ఫలితంగా లక్షలాదిమంది జీవనోపాధి కోల్పోయారన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే మంగంపేట, కాపుపల్లె హరిజవాడ, అరుంధతివాడ గ్రామాల తరలింపునకు దాదాపు వంద ఎకరాల భూసేకరణ చేపట్టి వేగవంతం చేశారన్నారు. ఏపీటీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్‌రెడ్డి మాట్లాడుతు రోడ్‌షోకు భారీగా తరలివచ్చిన అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు చిత్తూరు జిల్లా జేసీఎస్ కన్వీనర్ తల్లెం భరత్‌కుమార్‌రెడ్డి, సీనియర్ నాయకుడు గుత్తిరెడ్డి హరినాథ్‌రెడ్డి, ఉప సర్పంచ్ కొలూరు మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీ, ఎమ్మెల్యేలకు ఘన స్వాగతం పలికారు. మధ్యాహ్నం కొలూరు రమణారెడ్డి కార్యకర్తలకు విందు భోజనం ఏర్పాటు చేశారు. కేజీఫ్ సినిమాలో నటించిన గరుడా విలన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సీడీ నాగేంద్ర, కొలూరు నారాయణరెడ్డి, కొలూరు శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెస్‌ఆర్, టి.శివారెడ్డి, జేసీఎస్ సచివాలయ కన్వీనర్ అమరేశ్వర్‌రెడ్డి, తల్లెం చంద్రమోహన్‌రెడ్డి, మార్కెట్ యార్డు డైరెక్టర్ వడ్డి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

చిట్వేలి: చిట్వేలిలో ఆదివారం సాయంత్రం రాజంపేట ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, రైల్వేకోడూరు ఎమ్మెల్యే అభ్యర్థి కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో భారీ రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులు రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఎల్‌వీ మోహన్ రెడ్డి, ఉమా మహేశ్వర్ రెడ్డి, మలిశెట్టి వెంకటరమణ తదితరులుపాల్గొన్నారు.

పుల్లంపేటలో ప్రచారం

పుల్లంపేట: రైల్వేకోడూరు నియోజకవర్గ సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, ఎంపీపీ ముద్దా బాబుల్ రెడ్డి, మండల కన్వీనర్ ముస్తాక్‌ల ఆధ్వర్యంలో శనివారం రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పుల్లంపేట, ఉడుమువారిపల్లెలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు చేసిన అరాచకాలను దృష్టిలో పెట్టుకొని రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని వారు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు ముద్దా రామసుబ్బారెడ్డి, పుల్లంపేట వ్యవసాయ సలహామండలి చైర్మన్ సుదర్శన్ రెడ్డి, తురకా శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వందశాతం లక్ష్యంగా హోమ్ ఓటింగ్



హోమ్ ఓటింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

రాయచోటి: జిల్లాలో హోమ్ ఓటింగ్ ప్రక్రియ ఆదివారం కూడా కొనసాగింది. శుక్రవారం నుంచి పలువురు వృద్ధులు ఇంటి వద్ద నుంచి తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ హోమ్ ఓటింగ్‌ను పర్యవేక్షిస్తున్నారు. హోమ్ ఓటింగ్ ఆప్షన్‌ను ఎంచుకున్న 714 మంది ఓట్ల వివరాలను సేకరించి ఈ మేరకు ఎన్నికల సంఘం ఏర్పాట్లను చేసింది. హోమ్ ఓటింగ్‌ను ఎంచుకున్న ఓటర్ల ఇంటి వద్దకే అధికారుల బృందం వెళ్లి బ్యాలెట్ పేపర్లను అందజేస్తోంది. జిల్లా వ్యాప్తంగా మొత్తం 9782 మంది వృద్ధులు, పీడబ్ల్యూడీలు 18,153 మంది హోమ్ ఓటింగ్ అర్హత కలిగి ఉన్నారు. వీరిలో 85 ఏళ్ల పైబడిన వృద్ధులు 9782 మంది, 40 శాతం అంగవికలత్వం పైబడిన దివ్యాంగులు 18,153 మంది ఉన్నట్లు వారు తెలిపారు. వీరిలో కేవలం 714 మంది మాత్రమే హోమ్ ఓటింగ్ విధానాన్ని ఎంచుకున్నారన్నారు. శుక్ర, శనివారాలలో 458 మంది తమ ఓటు హక్కును ఇంటి నుంచే వినియోగించుకున్నారు. మిగిలిన వారు కూడా తమ ఓటుహక్కును వినియోగించుకునేలా అధికారులు తమ విధులను నిర్వర్తిస్తున్నారు.

క్లుప్తంగా

రాయలసీమకు ఏం చేస్తారో చెప్పాలి?

ప్రొద్దుటూరు : రాజకీయ పార్టీలు రాయలసీమకు ఏమి చేస్తారో ప్రజలకు చెప్పాలని ఆదివారం ప్రొద్దుటూరులో ప్రజా సంఘాల నాయకులు కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ఎన్నికలు వచ్చినప్పుడు రాజకీయ పార్టీలకు ప్రజల సమస్యలు గుర్తుకు వస్తాయి కానీ రాయలసీమ సమస్యలు అధికార, ప్రతిపక్ష పార్టీలకు గుర్తుకు రావడం లేదన్నారు. రాయలసీమకు అతిముఖ్యమైన నీటి పారుదల రంగం గురించి మాట్లాడటం లేదని, కరువుబారిన పడి వేలాది గ్రామాలు వలసపోతున్న సీమ పల్లెల దుస్థితిని పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విభజన చట్టం స్ఫూర్తికి వ్యతిరేకంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 2023 అక్టోబర్ 6న రాయలసీమ నీటి హక్కులకు శాశ్వత సమాధి కట్టే చీకటి చట్టం తెచ్చిందన్నారు. విభజన చట్టం ప్రకారం రాయలసీమ ప్రజలు పోరాడి సాధించుకున్న నీటి హక్కులను ఈ చట్టం దెబ్బతీస్తుందన్నారు. రాయలసీమలోని హంద్రీనీవా, తెలుగుగంగ, గాలేరు–నగరి, వెలుగొండ ప్రాజెక్టులను కేంద్రం పూర్తి చేయాలని తెలిపారు. ప్రజలు ఈ విషయాల గురించి పార్టీలను నిలదీయాలని పేర్కొన్నారు. రాయ లసీమ విద్యావంతుల వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్‌పీ మహమూద్, రాయలసీమ మహిళా శక్తి నాయకురాలు లక్ష్మీదేవి, రాయలసీమ విద్యార్థిశక్తి నాయకురాలు హరిత, దళిత సమాఖ్య నాయ కుడు ఎల్లయ్య, జేవీవీ రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్, డేవిడ్, దస్తగిరి, లెక్చరర్ శ్రీనివాస్, పౌరహక్కుల సంఘం నాయ కుడు సురేష్, విరసం వరలక్ష్మి, చైతన్య, పద్మ పాల్గొన్నారు.

కలకడ చేరుకున్న సాష్టాంగయాత్ర



చిత్తూరు-కర్నూలు జాతీయరహదారిపై కలకడలో సాష్టాంగయాత్ర చేస్తున్న భక్తుడు

కలకడ : గంగోత్రి నుంచి రామేశ్వరం వరకూ చేపట్టిన ఓ భక్తుడి సాష్టాంగయాత్ర ఆదివారం కలకడకు చేరుకుంది. వివరాల్లోకి వెళితే.. రాజగిరిమహారాజ్ (40) అనే భక్తుడు గత ఏడాది ఏప్రిల్ 14వతేదిన ఉత్తారాఖాండ్‌లోని గంగోత్రి సాష్టాంగయాత్ర ప్రారంభించాడు. భక్తి తో మండుటు ఎండలో రోడ్డులో, మట్టిలో పాకుతూ చేపట్టిన యాత్ర చూసి అనేక మంది ముక్కనవేలు వేసుకున్నారు. ధర్మంకోసం ఈయాత్ర చేపట్టినట్లు తెలిపారు. 3200కిలోమీటర్లు నడవకుండ పడుకుని పాకుతూ చేపట్టడం భక్తితో తప్ప ఎవ్వరూ చేయలేని సాహసం అని అంటున్నారు. రామేశ్వరం వరకూ పాకుతూనే యాత్ర పూర్తి చేస్తానని తెలిపారు. ఆయన వెంట 70సంవత్సరాల రామ్‌నివాస్ అనే భక్తులు సైకిల్‌పై రోజువారి తిండికి మాత్రం సమకూర్చుతున్నట్లు తెలిపారు.

వైఎస్సార్‌సీపీలోకి వలసల వెల్లువ



వైఎస్సార్ సీపీలో చేరిన వారితో మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి, సుదీప్ కుమార్ రెడ్డి



టీడీపీ నుంచి వైఎస్‌ఆర్‌సీపీలో చేరినవారితో ఆకేపాటి సాయి భరత్‌రెడ్డి



పెద్దతిప్ప సముద్రం: మద్దయ్యగారిపల్లిలో పార్టీలో చేరిన వారితో ద్వారకనాథ్‌రెడ్డి

ఎన్నికలు దగ్గరయ్యే కొద్దీ వైఎస్సార్‌సీపీలోకి వలసలు జోరందుకున్నాయి. ఇటీవల వైఎస్సార్‌సీపీ ప్రకటించిన మేనిఫెస్టోకు ఆకర్షితులై కొందరు.. సీఎం జగన్ పాలన నచ్చి మరికొందరు ఇతర పార్టీల నుంచి వైఎసోస్‌ర్ సీపీలోకి స్వచ్ఛందంగా చేరుతున్నారు.

లక్కిరెడ్డిపల్లి : మండలంలోని కోనంపేట పంచాయతీలోని కాలాడివాండ్లపల్లె, ఎర్రప్పగారిపల్లె, చెరువు ముందరవడ్డెపల్లి, కోనంపేట, ఎస్సీకాలనీ, వడ్డిపల్లిలలో మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ కాలాడి ప్రభాకర్ రెడ్డి, వైఎస్సార్ సీపీ యూత్ నాయకులు కాలాడి వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు వైఎస్సార్‌సీపీలోకి చేరారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి సోదరుడు సుదీప్ కుమార్ రెడ్డి, ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, సింగల్ విండో ప్రెసిడెంట్ ఎర్రంరెడ్డి, మాజీ ఎంపీపీ అంబాబత్తిన రెడ్డయ్య, ఉమాపతి రెడ్డి, మాజీ సర్పంచ్ కొండా ప్రసాద్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు లక్ష్మీనారాయణ, పోలిరెడ్డి సుబ్బారెడ్డిల సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు

50 కుటుంబాల చేరిక

చింతకొమ్మదిన్నె : కడప నగర పరిధిలోని 17వ డివిజన్లో గల అంగడి వీధిలో ఆదివారం కార్పొరేటర్ చంద్రహాస్ రెడ్డి, డివిజన్ ఇంచార్జ్ మట్లీ శ్రీనివాసులు రెడ్డిల ఆధ్వర్యంలో ఎర్రగుళ్ల వెంకటయ్య, ఎర్ర గొల్ల వెంకట శివకుమార్ నేతత్వంలో ఆదివారం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్ రెడ్డి సమక్షంలో 50 కుటుంబాల వారు వైఎస్‌ఆర్‌సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో ఎర్రగుళ్ల శివప్రసాద్, దాసరి గణేష్, దాసరి వెంకటరమణ, ఇల్లపల్లి కార్తీక్, నాగ శివ, నాగవేణి, మల్లీశ్వరి, కష్ణప్రసాద్, గంగాధర్, హరి, శరత్ కుమార్, రాజు, పెంచలమ్మ, సుధారాణి, తదితరులు పార్టీలో చేరారు

ఓబుళంపల్లె నుంచి.. మండలంలోని ఓబులంపల్లి గ్రామానికి చెందిన 20 కుటుంబాల వారు టిడిపి నుంచి వైఎస్‌ఆర్సిపి లో ఆదివారం ఎమ్మెల్యే పి వీంద్రనాథ్ రెడ్డి, సీకే దీన్నే జడ్పీటిసి పి నరేన్ రామాంజుల రెడ్డి సమక్షంలో ఆయన పార్టీ కార్యాలయంలో చేరారు. పార్టీలో చేరిన వారిలో ఎన్. నాగార్జున రెడ్డి, జి.విశ్వనాథరెడ్డి, బి. మహేశ్వర్ రెడ్డి, బి.సురేష్ రెడ్డి, బి.రామకష్ణారెడ్డి, పి. శివ రెడ్డి, పి. నాయబ్ ఖాన్, ఎస్. సయ్యద్ హుస్సేన్, ఎస్. మౌలాలి, ఎస్. రహమతుల్లా, ఎస్. రసూల్ , ఎస్. నాయబ్, ఎస్. సద్దాం, పి. రసూల్, పి. నాగమల్లారెడ్డి, పి.రహమత్ ఖాన్, పి.మల్లేష్, పి. శివ చంద్రారెడ్డి , పి.శివ శంకర్ రెడ్డి ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా ప్రభాకర్ రెడ్డి, మాజీ కన్వీనర్ గుత్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మండల ఉపాధ్యక్షుడు గజ్జల సుధాకర్ రెడ్డి, ఎంపీటీసీ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు

మోదీన్‌సాబ్‌పల్లిలో 15 కుటుంబాలు చేరిక

సిద్దవటం : మండలంలోని శాఖరాజుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని మోదీన్‌సాబ్‌పల్లె గ్రామంలో ఆదివారం రాజంపేట వైఎస్‌ఆర్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి తనయుడు ఆకేపాటి సాయి భరత్‌రెడ్డి ఆధ్వర్యంలో మోదీన్‌సాబ్‌పల్లి గ్రామానికి చెందిన 15 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్‌ఆర్‌సీపీలో చేరారు. వారిలో చింతోటి జయన్న, చింతోటి ఓబులపతి, జి. ఎల్లయ్య, కలిమెల రమేష్‌బాబు, మల్లి పుల్లయ్య, కలిమెల రాజ, ఎం. రామచంద్రయ్య, కె. నరసింహులు వీరితోపాటుగా వీరి అనుచరులు 15 కుటుంబాలవారు చేరారు. రాష్ట్ర గృహనిర్మాణల శాఖ డైరెక్టర్ ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి, వైఎస్‌ఆర్‌సీపీ రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి ఏకుల రాజేశ్వరిరెడ్డి, జిల్లా రైతు విభాగం ఉపాధ్యక్షుడు జ్యోతి వెంకటసుబ్బారెడ్డి, సర్పంచ్ శ్రీకాంత్, మాజీ సర్పంచ్ ఆవుల వెంకటరమణ, మండల యూత్ కన్వీనర్ వావిళ్ల శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.

30 మంది..

పీలేరురూరల్ : మండలంలోని తలపుల పంచాయతీ పెద్దహరిజనవాడలో 26 మంది, శీలావారిపల్లెలో నలుగురు మొత్తం 30 మంది టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరారు. ఆదివారం రాత్రి పీలేరు, కేవీపల్లె మండలాల పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరినవారిలో యర్రయ్య, బాబు, పాండు, మహేష్, సుదర్శన్, వెంకటరమణ, సిద్దయ్య, ప్రసాద్, మహేష్, నరసింహులు, హరి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మల్లికార్జునరెడ్డి, చక్రపాణిరెడ్డి, సుబ్బారెడ్డి, మస్తాన్, మదనమోహన్‌నాయుడు, సతీష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి 60 కుటుంబాల చేరిక

పెద్దతిప్పసముద్రం: మండలంలోని మద్దయ్యగారిపల్లి పంచాయతికి చెందిన కొత్తకోట హరిప్రసాద్ ఆధ్వర్యంలో 60 కుటుంబాలకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం వైఎస్సార్‌సీపీలోకి చేరారు. తంబళ్ళపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ కండువాలతో వారిని సత్కరించారు. మండల బీసీ సంఘం అధ్యక్షుడు కే.ఓబులేసు, మాజీ ఎంపీటీసీ అంజప్ప, గ్రామ అధ్యక్షుడు భీమా, బూత్ కమిటి ఇన్చార్జ్ రవీంద్ర, శంకరప్ప, మణి, నాగరాజు, గుప్తా, ఆదినారాయణ,వెంకటేష్, అప్పిరెడ్డి, సురేష్, వెంకట్రమణ,మారుతి, సత్యం, మాబూ, అగ్గిరాముడు, శివన్న, రామచంద్ర, శ్రీనివాసులుతో పాటు మరో 40 కుటుంబాలకు చెందిన టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిక కార్యక్రమానికి వందలాదిగా జనం తరలి వచ్చి ద్వారకనాథ్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరిక

రామసముద్రం: మండలంలోని మాలేనత్తం పంచాయతీ ఉప్పినెల్లి గ్రామంలో ఆదివారం ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ అధ్యక్షతన 30 మంది యువకులు వైఎస్సార్‌సీపీలోకి చేరారు. పార్టీలో చేరిన వారికి నిస్సార్ అహమ్మద్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోని ఆహ్వానించారు. జెడ్పీటీసీ రామచంద్రారెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ కొండూరు కృష్ణారెడ్డి, వైస్‌ఎంపీపీ రమణారెడ్డి, మండల కన్వీనర్ నంద, మస్తాన్, దొడ్డిపల్లి ఆనంద, రవి, బసప్ప, కేశవ, హేమంత్, సుమంత్, భవ్య, ఆసుపత్రి డాక్టర్ సుబ్బారెడ్డి, నరసింహారెడ్డి, చెంగారెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బీఎన్ మాధవ రాయుడును ఆహ్వానిస్తున్న ఎంపీఅవినాష్‌రెడ్డి



రామసముద్రం : పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్ అహ్మద్

వడదెబ్బకు రాలుతున్న పండుటాకులు



మహబూబ్ సాహెబ్ మృతదేహం



లక్ష్మయ్య (ఫైల్)

పోరుమామిళ్ల: వారం పది రోజులుగా ఎండలు విపరీతంగా పెరిగిపోయాయి. 45 డిగ్రీలు దాటిపోయింది. ఉదయం 7 నుంచే ఉక్కపోతతో జనం అల్లాడిపోతున్నారు. దీంతో వయోవృద్దులు తట్టుకోలేక పోతున్నారు. వడదెబ్బకు ప్రాణాలు విడుస్తున్నారు. ఆదివారం పట్టణంలోని బెస్తవీధికి చెందిన మహబూబ్‌సాహేబ్ (73) వడదెబ్బతో మృతి చెందాడు. శనివారం ఆర్యవైశ్య వృద్ధుడు తులసి వెంకటసుబ్బయ్య(73) వడదెబ్బతో మృతి చెందాడు. అగ్రహారానికి చెందిన 90 ఏండ్ల వృద్ధుడు కటారు పెద్ద వెంకటయ్య కడప రిమ్స్ ఆసుపత్రిలో రెండు రోజులుగా చికిత్స పొందుతున్నాడు.

కొండాపురం : మండల కేంద్రంలోని పాత కొండాపురానికి చెందిన జొల్లు వెంకట లక్ష్మయ్య(75) వడదెబ్బతో ఆదివారం మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. వారం రోజుల నుంచి ఎండలు తీవ్రంగా ఉన్నాయి. ఇంటి ఆవరణలో ఉన్నట్లుండి స్పృహ కోల్పోయి మృతి చెందినట్లు తెలిపారు.

వడదెబ్బతో 5మంది మృతి

బ్రహ్మంగారిమఠం : మండలంలోని పలుగ్రామాల్లో ఆదివారం వడదెబ్బతో 5మంది వృద్దులు మృతి చెందారు. ఎండలు అధికంగా ఉండడంతో మండలంలోని రాజుపేటలో ముగ్గురు, పెద్దురాజుపల్లెలో ఒక్కరు, గుండాపురంలో ఒకరూ మృతి చెందారు. వైద్య సిబ్బంది గ్రామాల్లోకి వెళ్లి వడదెబ్బ నివారణ గురించి తగు సూచనలు ఇవ్వడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

అనుమానాస్పదస్థితిలో వృద్ధురాలి మృతి



మృతి చెందిన గుర్రమ్మ

కొండాపురం : మండల పరిధిలోని పి.అనంతపురం గ్రామానికి చెందిన గుర్రమ్మ(60) అనుమానాస్పద స్థితి లో మృతి చెందింది. ఎస్ఐ యోగీంద్ర ఆదివారం తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గుర్రమ్మ పుశువుల పేడ సేకరించి దాన్ని విక్రయిస్తూ జీవనం సాగించేది. శనివారం పేడ కోసం ఇంటి నుంచి బయటకు వెళ్లింది. అయితే ఎస్. తిమ్మాపురం గ్రామ సమీపంలోని కంప చెట్ల వద్ద మృతి చెందినట్లు స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలాన్ని ఎస్ఐ పరిశీలించి అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నేడు బీటీపల్లెకు వైఎస్ భారతిరెడ్డి రాక

చక్రాయపేట : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సతీమణి వైఎస్ భారతిరెడ్డి సోమవారం మండలంలోని సురభి గ్రామానిక రానున్నారు. బీటీపల్లెలో ఇంటింటా ప్ర చారం నిర్వహించనున్నారని, మండల ఇన్‌చార్జ్ వైఎస్ కొండారెడ్డి తెలిపారు.ఉదయం ఏడు గంటల నుంచి ఆమె ప్రచారంలో పాల్గొంటారని చెప్పారు. ఈకార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు పార్టీ శ్రేణులు,అభిమానులు పెద్ద ఎత్తున హాజరు కావాలని ఆయన కోరారు.

నేత్రదానం



కార్నియాలను అందజేస్తున్న కుటుంబ సభ్యులు

పులివెందుల రూరల్ : పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని చిన్నరంగాపురం గ్రామానికి చెందిన రాజుల పెద్దక్క (85) ఆదివారం మరణించింది. దీంతో ఆమె కుమారులు రామ్‌మోహన్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, కుమార్తె రామాంజనమ్మ, కోడళ్లు లక్ష్మిదేవి, రామాంజనమ్మ, అల్లుడు రామకృష్ణారెడ్డిలు నేత్రదానానికి అంగీకరిస్తూ స్నేహితఅమృతహస్తం సేవా సమితి నేత్రసేకరణ కేంద్రం అధ్యక్షులు రాజుకి సమాచారం ఇచ్చారు.మృతదేహం నుంచి కార్నియాలను సేకరించి హైదరాబాద్‌లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ నేత్రదానానికి వయసు పరిమితం లేదని, మనిషి మరణించిన సమయంలో అవగాహన ఉండి సరైన సమయంలో స్పందించి 9966509364, 7093204537 నంబర్లకు సమాచారం అందిస్తే కార్నియాలను సేకరించి అంధత్వంతో బాధపడుతున్న వారికి చూపును ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా నేత్రదానానికి అంగీకారం తెలిపిన కుటుంబ సభ్యులకు సేవాసమితి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

వైఎస్‌ఆర్‌సీపీకి అండగా నిలవండి

వీరపునాయునిపల్లె : సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలవాలని డాక్టర్ ఇసి గంగిరెడ్డి కుమారుడు ఇసి దినేష్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని గోనమాకులపల్లె గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం అందించనటువంటి సుపరిపాలన సీఎం వైఎస్ జగన్ అందించారన్నారు. దేశంలోనే ఆదర్శవంతమైన పాలన అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌దేనన్నారు. జగన్‌ను మళ్లీ సీఎంగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. చంద్రబాబు కూటమి చెబుతున్న అబద్ధపు హామీలను నమ్మి మోసపోవద్దన్నారు. గతంలో అబద్దపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు .. హామీలను తుంగలో తొక్కారన్నారు. రైతులను, మహిళలను మోసం చేశారన్నారు. ఇప్పుడు మళ్లీ మోసం చేసేందుకు వస్తున్నారని.. ప్రజలు చంద్రబాబును నమ్మవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి, సర్పంచు సురేంద్రయాదవ్, మాజీ సర్పంచు పుల్లారెడ్డి, స్థానిక నాయకులు రామక్రిష్ణారెడ్డి, గోవిందురెడ్డి, సుధాకర్, శ్రీకాంత్, బ్రహ్మయ్య, ఆంజనేయులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ బాధితుల కోసం న్యాయపోరాటం



అగ్రిగోల్డ్ బాధితులను ఉద్దేశించి మాట్లాడుఉతన్న ముప్పాల నాగేశ్వరరావు

రాజంపేట రూరల్ : అగ్రిగోల్డ్ బాధితులకు పూర్తి న్యాయం జరిగేవరకు పోరాటాలు కొనసాగిస్తామని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ముప్పాల నాగేశ్వరరావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య, వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెల్లంకొండ శ్రీనివాసులు తెలియజేశారు. స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో ఆదివారం సుబ్బరాజు అధ్యక్షతన అగ్రిగోల్డ్ బాధితుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ పేరిట వేలకోట్ల రూపాయల ఆస్తులు ఉన్నాయని, బాధితులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి న్యాయం చేయాలని కోరారు. అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెల్లం కొండ శ్రీనివాసులు, సీపీఐ జిల్లా కార్యదర్శి పీఎల్ నరసింహులు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఏఐటీయూసీ రాజంపేట నియోజకవర్గ కార్యదర్శి ఎంఎస్ రాయుడు, ఏఐటీయూసి పట్టణ కార్యదర్శి ఈ సికిందర్, కరణం మల్లికార్జున, పెంచలయ్య, మల్లిక, నదియా, మాధవి తదితరులు పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య



ఇందాద్ మృతదేహం

లక్కిరెడ్డిపల్లి : మండల కేంద్రమైన లక్కిరెడ్డిపల్లె టౌన్‌లోని తహశీల్దార్ కార్యాలయం సమీపంలో నివాసం ఉంటున్న ఇందాద్ (20) అనే యువకుడు ఆదివారం సాయంత్రం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు సంఘటా స్థలానికి చేరుకొని పరిశీలించారు.

బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ



శ్రీ లక్ష్మీ చెన్న కేశవ స్వామి ఆలయంలో మేదినీ పూజను నిర్వహిస్తున్న అర్చకులు

వల్లూరు : ప్రముఖ పుణ్య క్షేత్రమైన పుష్పగిరిలో శ్రీ కామాక్షీ వైద్యనాథేశ్వర స్వామి, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు ఆదివారం రాత్రి అంకురార్పణ చేశారు. మొదట శ్రీ కామాక్షీ , వైద్యనాథ స్వామి ఆలయంలో ఆలయ పూజారి శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో గణపతి పూజతో కార్యక్రమాలను ప్రారంభించారు. స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం పుణ్యాహవాచనము, అఖండ దీపారాధన, రక్షా బంధనము కార్యక్రమాలను నిర్వహించారు. మృత్సంగ్రహణ అనంతరం ఆలయంలో బ్రహ్మోత్సవాలకు అంకురారోపణ చేశారు. కొండ పైన గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు అఖిల్ దీక్షితులు ఆధ్వర్యంలో ఉదయం స్వామివారికి అభిషేకం చేశారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. రాత్రి విశ్వక్సేన పూజతో కార్యక్రమాలను ప్రారంభించారు. పుట్ట వద్దకు వెల్లి పవిత్రమైన మట్టిని తీసుకుని వచ్చి భూదేవిగా అలంకరించి మేదినీ పూజను నిర్వహించారు. అనంతరం యాగశాలలో పాళికల్లో వుంచి సోమ కుంభాన్ని ఆవాహన చేసి నవధాన్యాలతో అంకురార్పణ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.

పుష్పగిరి బ్రహ్మోత్సవాల్లో నేడు

బ్రహ్మోత్సవాల్లో భాగంగా పుష్పగిరిలో సోమవారం శ్రీ కామాక్షీ వైద్యనాథేశ్వర స్వామి ఆలయంలో ఉదయం స్వామి వారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన జరుగుతాయి. అనంతరం అగ్ని ప్రతిష్టాపన , నవ కళశ స్థాపన జరుగుతాయి. రాత్రి ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. రాత్రి స్వామి వారికి హంస వాహన సేవ జరుగుతుంది.

శ్రీ లక్ష్మీ చెన్న కేశవ స్వామి ఆయలయంలో రాత్రి విశ్వక్సేన పూజ, అగ్ని ప్రతిష్టాపన, నవ కళశ స్థాపన, ధ్వజా రోహణం, భేరీ పూజలు జరుగుతాయి. స్వామి వారికి తిరుచ్చి వాహన సేవ వుంటుంది.

టీడీపీ కుట్ర రాజకీయం



పోలీసులతో వాగ్వాదానికి దిగిన కుటాగోళ్లపల్లె టీడీపీ కార్యకర్తలు



కుటాగోళ్లపల్లెలో ప్రచారం చేస్తున్న పెద్దిరెడ్డి కవితమ్మ

- ప్రచారానికి వెళ్లిన ఎమ్మెల్యే అభ్యర్థి భార్యపై అనవసరంగా గొడవకు దిగిన మహిళ
- వైఎస్సార్‌సీపీ ప్రచారాన్ని అడ్డుకునే ప్లాన్
- కుటుంబ సభ్యుల తోపులాటలో కిందపడిన మహిళ
- పోలీసుల రంగప్రవేశంతో ఆసుపత్రికి తరలించి దాడి చేశారని డ్రామాకు తెరలేపిన టీడీపీ నాయకులు

ములకలచెరువు: ఓటు బ్యాంకు రాజకీయాలు టీడీపీ నాయకులకు వెన్నతో పెట్టిన విద్య. ఎలాగైనా ఈ సారి అధికారంలోకి రావాలి, ప్రజల్లో వైఎస్సార్‌సీపీకి వస్తున్న ప్రజాదరణను ఏదో విధంగా అడ్డుకోవాలి, గొడవలకు ప్రేరేపించి ప్రచారాన్ని అడ్డుకుంటే వైఎస్సార్‌సీపీ నాయకులు సహనం కోల్పోయి గొడవలకు దిగుతారు, తద్వారా తమ పార్టీకి మంచి ఆదరణ లభిస్తుంది. వైఎస్సార్‌సీపీకి ప్రజల్లో వ్యతిరేకత వస్తుంది. ఇది తెర వెనుక పచ్చ నాయకులు చేస్తున్న కుట్రలు. ఇందుకు అన్నమయ్య జిల్లా ములకలచెరువు మండలంలో ఆదివారం చోటుచేసుకున్న ఘటనే నిదర్శనం . నియోజకవర్గం వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీకి పెరుగుతున్న జనాదరణను చూసి జీర్ణించుకోలేక అక్కడక్కడ టీడీపీ సానుభూతి పరులు కుట్రలు పన్నుతున్నారు. రాజకీయంగా ఎదుర్కోలేక కుట్రలు, కుతంత్రాలతో పెద్దిరెడ్డి కుటుంబాన్ని టార్గెట్ చేస్తూ దుష్ప్రచారం చేసే పనిలో నిమగ్నమయ్యారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థి పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి సార్వత్రిక ఎన్నికల్లో గెలుపు నల్లేరుపై నడకగా మారింది. ఎలాగైనా ప్రజల్లో చెడ్డపేరు తెచ్చేందుకు టీడీపీ సానుభూతి పరులు డ్రామాలకు తెరలేపుతున్నారు. ఇందులో భాగంగానే ములకలచెరువు మండలం వేపూరికోట పంచాయతీ కుటాగోళ్లపల్లెలో ఆదివారం తెరలేపారు. ఈ పల్లెలో సుమారుగా 30 కుటుంబాలు ఉంటాయి. గతంలో 70 శాతం టీడీపీకి చెందినవారే. 20 ఏళ్లుగా ఈ ఊరికి తారు రోడ్డులేదు, సీసీ రోడ్లు, తాగునీటి బోరుసైతం లేదు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కుటాగోళ్లపల్లెకు వెళ్లిన ఎమ్మెల్యేకు సమస్యలను ప్రజలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే అధికారులకు ఆదేశాలు జారీచేసి పనులు పూర్తి చేయించారు. ఫిర్యాదు చేసిన వెంటనే సమస్యలు పరిష్కరించడంతో అక్కడి ప్రజలు వైఎస్సార్‌సీపీకి సానుకూలంగా మారారు. దీంతో ఓర్వలేక కొందరు టీడీపీ వారు అప్పుడప్పుడు గ్రామంలో గొడవలు లేపేవారు. ప్రజలు భయభ్రాంతులకు గురయ్యేవారు. ఈ నేపథ్యంలో వేపూరికోటలో ప్రచారం ముగించుకొని కుటాగోళ్లపల్లెలోకి వెళ్లి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి భార్య కవితమ్మ ప్రచారం మొదలు పెట్టారు. కళ్యాణి అనే మహిళకు ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఇంతలోనే కళ్యాణి అనే మహిళ మా ఊరిలో తాగునీరు రాలేదు, వీధి లైట్లు లేవని ఫిర్యాదు చేసింది. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున తర్వాత పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. పక్కనే ఉన్న గ్రామ సర్పంచ్ సునీతమ్మ సైతం ఆదేమాట చెప్పారు. ముందుగానే పథకం రచించిన టీడీపీ సానుభూతిపరులు కళ్యాణి ఆమే భర్త మల్లికార్జును అడ్డుపెట్టుకొని పలువురు గొడవకు దిగారు. పరిష్కరించకపోతే మీరు మా గ్రామంలోకి ఎందుకు వచ్చారు అంటూ అత్యుత్సాహం ప్రదర్శిచారు. గ్రామస్తులు అదుపు చేయడానికి వారించినా లెక్క చేయకుండా వైఎస్సార్ సీపీ వారిపైకి దూసుకొచ్చారు. గంట పాటు వారు కేకలు వేస్తూ ఉద్రిక్త వాతావరణం నెలకొల్పారు. సమాచారం అందుకున్న ఎస్ఐ తిప్పేస్వామి తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని నిలవరించే పనిలో నిమగ్నమయ్యారు. అయినా పోలీసుల మాటలు సైతం పట్టించుకోకుండా ఘర్షణను తలపించేలా చేశారు. ఈ ఘర్షణ వాతావరణంలో తోపులాటలో కళ్యాణి(28) కిందపడిపోయింది. ఇంక చేసేదిలేక కల్యాణిపై దాడి చేశారంటూ 108ను పిలిపించి మదనపల్లె జిల్లా హాస్పిటల్‌కు తరలించి డ్రామాకు తెర లేపారు. అక్కడి వైద్యులు చికిత్స చేసి సురక్షితంగా ఉందని గ్రామ ప్రజలు చెబుతున్నారు.